# నిజాం కళాశాల

# తెలుగు శాఖ

## ప్రోగ్రామ్ ఔట్ కమ్(సబ్జెక్ట్ -తెలుగు)

తెలుగు శాఖ నుంచి డిగ్రీ విద్యార్థుల కోసం ద్వితీయ భాష తెలుగును, బి.ఏ(ఎం.ఎల్) తెలుగు సబ్జెక్టలను బోధిస్తున్నాం. బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులకు ద్వితీయ భాష తెలుగును బోధించటం వలన వాళ్లకు భాషా, సాహిత్యాల పరిచయం ఏర్పడుతుంది. బి.ఏ విద్యార్థులకు ఆప్షనల్ తెలుగును బోధించటం వలన సాహిత్య ప్రక్రియలపై, భాషాంశాలపై స్థూల అవగాహన ఏర్పడుతుంది. అందుకోసం ఈ రెండు కోర్సులను మా శాఖ నుంచి ఆహ్వానిస్తున్నాం. ఈ కోర్సుల వలన ఈ కింది ప్రయోజనాలు ఉన్నాయి.

## సామాజిక ప్రయోజనం:

1. ఏ సమాజానికైనా భాష జీవం వంటిది. అట్లాంటి భాషను లిఖిత రూపంలో విద్యార్థులకు అందించటం వలన సామాజిక ప్రయోజనం నెరవేరుతుంది.
2. సాహిత్యం సామాజిక ప్రతిబింబం. సమాజంలోని ప్రాకృతిక, మానవ వికాస దశలను లిఖిత రూపంలో సాహిత్యం ఒక తరం నుంచి మరో తరానికి అందిస్తుంది.

## విద్యార్థికి జరిగే ప్రయోజనం

1. తెలుగు మాతృభాష. కనుక విద్యార్థి భాషా నైపుణ్యాలను పొందటానికి తెలుగు బోధన ఉపయోగపడుతుంది.
2. ఏ ఇతర శాస్త్రాల ద్వారా పొందలేని మానసిక వికాసాన్ని విద్యార్థి మాతృ భాష ద్వారా పొందగలుగుతారు.
3. సాహిత్య అధ్యయనం ద్వారా విద్యార్థులు మానవీయ విలువలను నేర్చుకుంటారు.
4. కుటుంబ, సామాజిక సంబంధాలను విద్యార్థులకు సాహిత్యం ద్వారా నేర్పించవచ్చు.
5. గతం తాలూకు చరిత్ర, సంస్కృతిని సులభ పద్ధతిలో సృజనాత్మక సాహిత్యం ద్వారా విద్యార్థులకు నేర్పించవచ్చు.
6. మాతృభాష బోధన అతి ముఖ్యమైన సబ్జెక్ట్‌గా ఉంటుంది. కనుక సాహిత్యం చదివిన విద్యార్థులకు అధ్యాపకులుగా ఉపాధి అవకాశం దొరుకుతుంది.
7. ఆధునిక సమాజాలలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియ, సోషల్ మీడియ ప్రాధాన్యత విపరీతంగా పెరిగింది. తెలుగు భాషను చదువుకున్న విద్యార్థులకు ఈ అన్నిరకాల మీడియాలో ఉపాధి అవకాశం దొరుకుతుంది.
8. మాతృభాష మీద పట్టున్న విద్యార్థులు ఇతర ఏ భాషలనైనా సులభంగా నేర్చుకోగలుగుతారు. అది తెలుగు బోధన వలన విద్యార్థులకు జరిగే ప్రయోజనం.
9. రచయితలకు సమాజంలో మేధోపరమైన గౌరవం ఉంటుంది. దాదాపుగా రచయితలందరూ సాహిత్య అధ్యయనం వలననే తయారవుతారు. కనుక తెలుగు సాహిత్యాన్ని బోధించడం వలన విద్యార్థులు రచయితలుగా మారే అవకాశం ఉంది.
10. ఇవ్వాల్టి సమాజంలో ప్రతీ వస్తువు ప్రచారం ద్వారానే అమ్ముడవుతుంది. మీడియాలో ఈ ప్రచారానికి కావల్సిన కొటేషన్స్‌ను తెలుగును సూక్ష్మంగా అధ్యయనం చేసిన విద్యార్థులే రాయగలుగుతారు. ఈ సంస్థలలో తెలుగు చదివిన విద్యార్థులకు ఉపాధి లభిస్తుంది.

# నిజాం కళాశాల

# తెలుగు శాఖ

## ప్రోగ్రామ్ ఔట్‌కమ్(సబ్జెక్ట్ -తెలుగు)

తెలుగుశాఖ డిగ్రీ విద్యార్థుల కోసం(బి.ఏ, బి.కాం-బి.ఎస్సీ) ద్వితీయ భాషగా తెలుగును పేపర్-I, పేపర్-II గా బోధిస్తున్నది. లాంగ్వేజ్‌పూల్ కోర్సుగా భాషా నైపుణ్యాలను నేర్పిస్తున్నది. ఇవి కాకుండా బి.ఏ స్థాయిలో ఆప్షనల్ తెలుగును 8 పేపర్లుగా బోధిస్తున్నది.

## ద్వితీయ భాష తెలుగు కోర్స్ ఔట్‌కమ్

1. విద్యార్థులకు సాహిత్యం గురించిన ప్రాథమిక అవగాహన ఏర్పడుతుంది.
2. డిగ్రీ స్థాయి విద్యార్థులకు భాషా పరిజ్ఞానం లభిస్తుంది.
3. ఇతరుల పట్ల గౌరవ, మర్యాదలతో వ్యవహరించే తీరు సాహిత్య బోధన ద్వారా అలవడుతుంది.
4. డిగ్రీలో తెలుగు చదివిన విద్యార్థులు దేశంలో ఎక్కడైనా ఎం.ఏ(తెలుగు) చదువుకోవచ్చు.
5. భాషా నైపుణ్యాలు సంపాదించి మీడియాలో, ఇతర రచనా రంగాలలో ఉపాధిని పొందవచ్చు.

# లాంగ్వేజ్‌పూల్ కోర్స్ ఔట్‌కమ్

1. పత్రికా రచన నైపుణ్యాలు నేర్పిస్తాం. తద్వారా జర్నలిస్టులుగా ఉపాధిని పొందుతారు.
2. స్క్రిప్ట్ రచనా నైపుణ్యాలను నేర్పిస్తాం. దీని ద్వారా రచయితలుగా ప్రయోజనాన్ని పొందుతారు.
3. సృజనాత్మక సాహిత్య ప్రక్రియలైన కవిత్వం, కథ, నవల, లేఖ మొదలైన వాటిలో రచనా పద్ధతులను నేర్పిస్తాం. ఫలితంగా నైపుణ్యం గల రచయితలుగా స్థిరపడవచ్చు.
4. సాహిత్య అధ్యయనం ఒక అలవాటుగా ఉండాలి. దీనిని బోధన ద్వారా విద్యార్థులకు నేర్పించటం జరుగుతుంది.

# ఆప్షనల్(తెలుగు) కోర్స్ ఔట్‌కమ్

## పేపర్–I, II (కవిత్వం)

1. పద్యాన్ని చదివి అర్థం చేసుకునే పద్ధతిని నేర్పించడం ఉంటుంది.
2. వచన కవిత్వాన్ని చదివి దానిలో ఉన్న వస్తు, శిల్ప నైపుణ్యాలను, వైవిధ్యాన్ని విద్యార్థికి అర్థం చేయించే బోధనా పద్ధతి ఉంటుంది.
3. కవిత్వ అధ్యయనం వలన విద్యార్థికి భాషా నైపుణ్యం పెరుగుతుంది.
4. దీని ద్వారా నివేదికా రచన, వ్యాస రచనలో ప్రావీణ్యం పొంది ఉపాధి అవకాశాలను పొందుతారు.
5. సృజనాత్మక సాహిత్యంలోని ప్రత్యేకాంశాల బోధన ఉంటుంది. దీని ద్వారా విద్యార్థిలో సృజనాత్మకత వికసిస్తుంది.

## పేపర్– III, IV (సాహిత్య చరిత్ర)

1. సాహిత్య చరిత్రను అధ్యయనం చేయడం వలన విద్యార్థికి తెలుగు సాహిత్య గత, వర్తమానంపై అవగాహన పెరుగుతుంది.
2. సాహిత్య చరిత్రలో కవులు–కావ్యాలు, సాహిత్య ఉద్యమాలు, సాహిత్య ప్రక్రియ గురించిన బోధన ఉంటుంది. ఈ అంశాలకు సంబంధించిన ప్రశ్నలు వివిధ పోటీ పరీక్షలలో అడుగుతారు. వీటిపై అవగాహన ఉండటం వలన విద్యార్థులకు సులభంగా ఉద్యోగాలు లభిస్తాయి.
3. సాహిత్య సంప్రదాయం గురించిన అవగాహన ఉన్న విద్యార్థులు అధ్యాపకులుగా ఉపాధిని పొందుతారు. ఈ కోర్సును బోధించటం వలన విద్యార్థులలో సాహిత్య పరిణతి పెరుగుతుంది.
4. సాహిత్య చరిత్ర ద్వారా సామాజిక చరిత్ర తెలుసుకునే అవకాశం విద్యార్థులకు ఈ కోర్సు ద్వారా లభిస్తుంది.

## పేపర్ – V (వ్యాకరణం)

1. వ్యాకరణాన్ని విద్యార్థి అధ్యయనం చేయడం వలన భాషా నిర్మాణం తెలుస్తుంది. అక్షర దోషాలు లేకుండా రాసే శక్తి లభిస్తుంది. దీని వలన అధ్యాపకులుగా ఉపాధిని పొందవచ్చు.
2. భాషా సంస్కారం ప్రతీ సాహిత్య విద్యార్థికి అవసరం. ఇది వ్యాకరణం ద్వారా అబ్బుతుంది.
3. వ్యాకరణం, అలంకారాలు, ఛందస్సులను కలిపి సాహిత్య శాస్త్రం అంటారు. ఈ శాస్త్రానికి సంబంధించిన సంపూర్ణ అవగాహన ఈ కోర్సు ద్వారా విద్యార్థికి అందుతుంది.

## పేపర్–VI (తెలుగు భాషా చరిత్ర)

1. భాష సాహిత్యాన్ని వ్యక్తీకరించే ఉత్తమ సాధనం. ఈ భాషను విద్యార్థులకు ఈ కోర్సు ద్వారా నేర్పించబడుతుంది.
2. మౌఖిక భాషకు, లిఖిత భాషకు మధ్య తేడా ఉంటుంది. ఇది తెలిసినవాళ్లే భాషావేత్తలు అవుతారు. ఈ కోర్సు బోధన వలన విద్యార్థులను భాషా శాస్త్రవేత్తలుగా రూపొందించవచ్చు.
3. లేఖనా నైపుణ్యం భాష ద్వారానే సాధ్యమవుతుంది. విద్యార్థులకు ఈ స్కిల్‌ను బోధించడానికి ఈ కోర్సు దోహద పడుతుంది.

## పేపర్– VII (విమర్శ)

1. ఈ కోర్సు బోధన వలన విద్యార్థిలో విమర్శనాత్మక దృక్పథం పెరుగుతుంది.
2. సాహిత్యాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసే శక్తి విద్యార్థికి లభిస్తుంది.
3. ఏ విషయాన్నైనా పోల్చిచూడటం అనే దృష్టిని విద్యార్థిలో పెంపొందించడం జరుగుతుంది.

## పేపర్ –VIII(ప్రాజెక్టు వర్క్)

1. కవులను ప్రత్యక్షంగా కలిసి ఇంటర్వ్యూ చేయడం వలన విద్యార్థులకు మధురానుభూతిగా మిగులుతుంది.
2. కవుల, రచయితల ప్రభావం విద్యార్థులపై పడి భవిష్యత్‌లో సృజనశీలురుగా రూపొందుతారు.
3. ప్రభావశీల కవుల, రచయితల పరిచయం విద్యార్థులు తమ జీవితంలో స్థిరపడడానికి ఉపయోగపడుతుంది.